Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# తెలంగాణ ప్రజలకు విముక్తి



- ప్రజా సంక్షేమం కోసమే ఆరు గ్యారెంటీలు
- కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తొందర్లోనే అమలు
- గత ప్రభుత్వ నిర్వాహకంతో విద్యుత్ సంస్థలు రూ.81,516 కోట్లు అప్పుల్లో
- 50 వేల 275 కోట్ల నష్టంలో విద్యుత్ సంస్థ కొనసాగుతుంది..
- పౌర సరఫరాల శాఖ 56 వేల కోట్లు అప్పుల్లో ..
- త్వరలో శాఖల వారీగా శ్వేత పత్రం విడుదల ..
- కొత్త ప్రభుత్వం ప్రయాణం ప్రజాసేవకు అంకితం..
- ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కృషి ..
- బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీలు అమలు..
- అమరవీరుల కుటుంబాలకు 250 గజాల ఇంటి స్థలం, గౌరవభృతి..
- వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ కు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది..
- ప్రతి పంటకు మద్దతు ధర ఇస్తాం..
- రూ. 2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ
- అసైన్డ్, పోడు భూములకు త్వరలోనే పట్టాల పంపిణీ చేపడుతాం..
- ఏడాది లోపు మా ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తుంది..
- ఆరు నెలల్లో మెగా డీఎస్సీ నిర్వహించి, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ ..
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్

**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** పదేళ్ల నిర్బంధ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిందని గవర్నర్ తమిళిసై అన్నారు. శుక్రవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ప్రజాకవి కాళోజీ కవితతో గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మార్పు ఫలాలు ప్రజలకు చేరుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తొందర్లోనే అమలు చేస్తామని ప్రభుత్వం పేర్కొందన్నారు. గత ప్రభుత్వ నిర్వాహకంతో విద్యుత్ సంస్థలు రూ.81,516 కోట్లు అప్పుల్లో ఉందన్నారు. 50 వేల 275 కోట్ల నష్టంలో విద్యుత్ సంస్థ

మిగతా 4లో

# కానిస్టేబుల్ నియామకాలు పూర్తిచేయండి



- అవసరం మేరకు హెూంగార్డుల్ని నియమించండి
- ఇప్పటి వరకూ చేపట్టిన నియామకాలపై నివేదిక ఇవ్వండి
- మాజీ డీఎస్పీ నళినికి ఉద్యోగం ఇచ్చేందుకు ఇబ్బందేంటి?
- పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

**యదార్థవాది,హైదరాబాద్, 15 డిసెంబర్ :** పోలీస్ శాఖలో కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. కానిస్టేబుల్ స్థాయిలో సివిల్, ఏఆర్, తదితర విభాగాల్లో మొత్తం 16,604 పోస్టుల భర్తీకి నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో 15,750 మంది శిక్షణకు ఎంపికయ్యారు. అయితే, రాత పరీక్షలో 4 ప్రశ్నలు తప్పుగా వచ్చాయని పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఆ కేసు త్వరలో విచారణకు రానున్న నేపథ్యంలో న్యాయపరమైన అంశాల్ని పూర్తి చేసి కానిస్టేబుల్ నియామక ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం సూచించారు. పోలీస్ శాఖలో నియామకాలపై సచివాలయంలో సంబంధిత విభాగాల అధికారులతో శుక్రవారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. నియామక ప్రక్రియలో లోటుపాట్లపై, వాటిని అధిగమించే అంశాలపై సవివర నివేదిక అందజేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. రాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచి ఇప్పటివరకూ చేపట్టిన ఉద్యోగ నియామకాలపై సైతం నివేదిక ఇవ్వాలన్నారు. పోలీస్ శాఖలో నిలిచిపోయిన హెూంగార్డుల నియామకాలను.. అవసరం మేరకు తిరిగి చేపట్టాలని డీజీపీ రవిగుప్తాను సీఎం

మిగతా 6లో

# త్వరలో మెగా డీఎస్సీ



- 12 వేల పోస్టుల భర్తీ!
- ఇప్పటికే 5,089 పోస్టులకు నోటిఫికేషన్..
- అదనపు పోస్టులు చేర్చి, అనుబంధ ప్రకటన?

**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవార్త. రాష్ట్రంలో మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు దాదాపు 12 వేల టీచర్ పోస్టులను గుర్తించినట్లు తెలిసింది. ఇప్పటికే భర్తీ చేయాలని నిర్ణయించిన 5,089 పోస్టులతో కలిపి అనుబంధ నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉంది. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు గవర్నర్ తమిళిసై శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించారు. దీంతో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం అధికారులు కసరత్తు ప్రారంభించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా 2017లో 13,500 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ తర్వాత మళ్లీ రెండు నెలల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం 6,612 టీచర్ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ పోస్టుల్లో పాఠశాల విద్యలో 5,089, ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు మరో 1,523 ఉన్నట్లు ప్రకటించారు. వీటిని డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ (డీఎస్సీ) ద్వారా నిర్వహించాలని నిర్ణయించారు. కలెక్టర్లు నోటిఫికేషన్

మిగతా 3లో

# ముందస్తు..!

- జోరు మీదున్న బీజేపీ.. నెల ముందుగానే
- లోక్‌సభ ఎన్నికలకు యోచన
- 7 నుంచి 10 దశల్లో ఎన్నికల నిర్వహణ
- తొలిదశలో.. మార్చి 10-15 మధ్య
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్?
- ఏపీ క్యాబినెట్ భేటీలో ముందస్తు
- ఎన్నికలపై వెల్లడించిన సీఎం జగన్
- ఫిబ్రవరి 20కే షెడ్యూల్ రావచ్చని వ్యాఖ్య

**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** షెడ్యూల్ కంటే ఒక నెల ముందే లోక్‌సభ ఎన్నికలు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. మూడు రాష్ట్రాల్లో విజయంతో ఉత్సాహం మీదున్న బీజేపీ.. లోక్‌సభ ఎన్నికలకు తొందరపడుతోందని, ఈ మేరకు ఫిబ్రవరిలోనే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇదే జరిగితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో లోక్‌సభ ఎన్నికలు మార్చి తొలి భాగంలోనే జరుగుతాయని అంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని పార్టీల అధినేతల కదలికలూ ఇవే సంకేతాలను ఇస్తున్నాయి. ప్రస్తుత 17వ లోక్‌సభ గడువు వచ్చే ఏడాది జూన్ 16వ తేదీతో ముగుస్తుంది. దీని ప్రకారం

మిగతా 2లో

# హైదరాబాద్‌లో వాల్యూ జోన్ హైపర్ మార్ట్

## పటాన్‌చెరు వద్ద ప్రారంభించిన సినీహీరో బాలకృష్ణ





**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** హైదరాబాద్‌లోనే మొట్టమొదటి అతిపెద్ద ఔట్‌లెట్ మాల్.. వాల్యూ జోన్ హైపర్ మార్ట్ శుక్రవారం పటాన్‌చెరులో ప్రారంభమైంది. వాల్యూ జోన్ బ్రాండ్ అంబాసిడర్, ప్రముఖ

మిగతా 4లో

# పంచాయతీ ఎన్నికలపై సందిగ్ధత!

- ఇంకా ఖరారు కాని బీసీ రిజర్వేషన్లు
- ప్రభుత్వానికి నివేదిక ఇవ్వని బీసీ కమిషన్




**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** రాష్ట్రంలో వచ్చే ఏడాది జనవరిలోగా జరగాల్సిన సర్పంచ్ ఎన్నికలపై సందిగ్ధం

మిగతా 2లో

# పార్లమెంట్‌లో భద్రతా లోపంపై వరుసగా రెండో రోజూ విపక్షాల ఆందోళన

## ఉభయసభలు సోమవారానికి వాయిదా



**యదార్థవాది,న్యూఢిల్లీ, 15 డిసెంబర్ :** పార్లమెంట్‌లో భద్రతాలోపంపై వరుసగా రెండో రోజూ ఉభయసభలు వాయిదాపడ్డాయి. ఉదయం పార్లమెంట్ ప్రారంభం కాగానే ఇటు లోక్‌సభ, అటు రాజ్యసభ రెండింటిలో

మిగతా 5లో

# మిషన్ భగీరథ కార్యకలాపాలపై మంత్రి సీతక్క సమీక్ష



**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి

మిగతా 5లో

# పదవీ బాధ్యతలు స్వీకరించిన తుమ్మల



**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ శాఖా మంత్రిగా తుమ్మల

మిగతా 7లో



**యదార్థవాది, సిద్దిపేట, 15 డిసెంబర్ :** సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు మండలం రాముని పట్లలో విషాదం చోటుచేసుకున్నది. భార్యా, ఇద్దరు పిల్లలతో సహా తుపాకీతో కాల్చుకుని కలెక్టర్ గన్‌మెన్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆకుల నరేశ్ అనే కానిస్టేబుల్ కలెక్టర్ గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన నరేశ్.. తన భార్య చైతన్య, కుమారుడు రేవంత్, కూతురు హిమశ్రీని తుపాకీతో కాల్చాడు. అనంతరం తానుకూడా కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆత్మహత్యకు గల కారణాల గురించి ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. అప్పుల విషయంలో భార్యా భర్తల మధ్య గొడవ జరిగిందని తెలుస్తున్నది. గొడవ తీవ్రరూపం దాల్చడంతో ఆగ్రహానికి లోనైనా నరేశ్.. స్కూల్‌కి వెళ్లిన పిల్లలను ఇంటికి తీసుకువచ్చాడు. మొదట భార్యను తుపాకీతో కాల్చి.. పిల్లలను కూడా కాల్చిచంపాడు. అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనా స్థలంలో క్లూస్ టీం ఆధారాలను సేకరిస్తున్నది.

## రెండో సారి మందు తాగి పట్టుబడ్డ వాహన దారుడు

### రెండు రోజుల జైలు శిక్ష విధించిన న్యాయమూర్తి

**యదార్థవాది, జగిత్యాల, 15 డిసెంబర్ :** మద్యం సేవించి వాహనంతో రెండో సారి పట్టుబడ్డ వ్యక్తిని స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గంప కరుణాకర్ నిందితుడికి రెండు రోజుల జైలు శిక్ష విధించిన సంఘటన శుక్రవారం జగిత్యాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఈ నెల 4 న జగిత్యాల లో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించిన కుడిసెల తిరుపతి పట్టుబడ్డారు. గతంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించిన తిరుపతి పట్టుబడగ కౌన్సిలింగ్ ఇచ్చి వదిలిపెట్టినట్లు ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం పేర్కొన్నారు. రెండోసారి పట్టుబడ్డ తిరుపతిని జగిత్యాల స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్న్యాయమూర్తి గంప కరుణాకర్ ముందు హాజరుపరుచగా రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం మాట్లాడుతూ తొలిసారి తాగి పట్టుబడ్డవారికి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలిపెట్టినట్లు పేర్కొన్నారు. రెండవసారి మందుతాగి పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం తోపాటు జైలు శిక్ష విధించ బడుతుందని ఎస్సై పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడి కోర్టుకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారందరినీ త్వరలో పట్టుకొని కోర్టులో హాజరుపరుస్తామని ట్రాఫిక్ ఎస్సై పేర్కొన్నారు.

## కానిస్టేబుల్ నియామకాలు పూర్తిచేయండి

(మొదటి పేజీ తరువాయి భాగం)

ఆదేశించారు. హెూంగార్డుల ఆరోగ్య, ఆర్థిక, వైద్య అవసరాలు తీర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వారి సేవల్ని మరింత విస్తృతస్థాయిలో ఉపయోగించుకోవాలని పోలీసు అధికారులకు సీఎం సూచించారు.

### కోరుకొండ తరహా స్కూల్..

పోలీసు, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు కోరుకొండ స్కూల్ తరహాలో.. ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. అలాగే.. రాష్ట్ర సాధన కోసం ఉద్యోగానికి రాజీనామా చేసిన డీఎస్పీ నళినీని పోలీస్ శాఖలో అదే హెూదాలో చేర్చుకునేందుకు ఇబ్బందేమిటని అధికారుల్ని సీఎం ప్రశ్నించారు. ఆమెకు ఉద్యోగం చేయాలన్న ఆసక్తి ఉంటే తక్షణం విధుల్లోకి తీసుకోవాలని సీఎస్, డీజీపీని ఆదేశించారు. పోలీస్ శాఖలో నియామకానికి ఏవైనా ఇబ్బందులు ఉంటే అదే హెూదాలో ఇతర శాఖలో ఉద్యోగం ఇవ్వాలని సూచించారు. ఉద్యోగాలకు రాజీనామా చేసి ఎన్నికల్లో ఓడిపోయినవారు చాలా మంది తిరిగి విధుల్లో చేరిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ సాధన కోసం ఉన్నత ఉద్యోగాన్ని త్యాగం చేసిన నళినికి తిరిగి ఉద్యోగం ఇవ్వడంలో అభ్యంతరాలు ఎందుకుండాలన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం రాజీనామా చేసిన నాయకులకు పదవులు వచ్చినప్పుడు.. నళినికి మాత్రం ఎందుకు అన్యాయం జరగాలన్నారు.

### సీఎంను కలిసిన గోరటి వెంకన్న, ముస్లిం మత పెద్దలు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని అసెంబ్లీలోని ఆయన చాంబర్‌లో కలిశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం.. గోరటి వెంకన్నను వెంటబెట్టుకుని సీఎం వద్దకు తీసుకెళ్లారు. ఈ భేటీపై మీడియా గోరటిని ప్రశ్నించగా.. తాను పార్టీ మారేవాడిని కానని, సీఎం రేవంత్‌ది తనది ఒకటే జిల్లా కావడంతో మర్యాదపూర్వకంగా కలవడానికి వచ్చానని చెప్పారు. అలాగే.. పలువురు ముస్లిం మత పెద్దలు, నాయకులు కూడా శుక్రవారం సీఎంను కలిసి మైనారిటీ సంక్షేమంపై చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపి ఆయనకు సన్మానం చేశారు.

పెట్టాడు. ఇంతకీ ఎవరు ఆ పోలీస్ ప్రజాప్రతినిధి..!పోలీసు ఉద్యోగానికి స్వస్తి పలికి చట్టసభల్లో అడుగుపెట్టాలని తహతహ లాడిన వారు ఎంతోమంది ఉన్నారు. పదవీ విరమణ పొందిన వారు కూడా ప్రజాప్రతినిధి కావాలనే తాపత్రయంతో పరుగులు పెట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.. కానీ అలాంటి పోలీస్ అధికారులు నేరుగా ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీచేసి గెలిచినవారు చాలా అరుదు. అందులోనూ ఒక రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎమ్మెల్యే గా గెలుపొందడం అంటే చరిత్రే..!వరంగల్ జిల్లా



వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.అర్ నాగరాజు ఇప్పుడు జనంలో చర్చగా మారాడు. ఐపీఎస్ ఉద్యోగం నుండి పదవీ విరమణ పొందిన వెంటనే ప్రజల చేత ఎన్నుకోబడి ఎమ్మెల్యే అయ్యాడు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా పదవీ విరమణ పొందిన వెంటనే ఖాకీ డ్రెస్ వదిలి, ఖద్దర్ చొక్కా వేశాడు. ఇంకేముంది అయనకు వర్ధన్నపేట నుండి కాంగ్రెస్ టికెట్ లభించింది. వర్ధన్నపేట సిట్టింగ్ ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై బంపర్ మెజార్టీతో గెలిచిన కేఆర్ నాగరాజు ఇప్పుడు అసెంబ్లీలో అడుగు పెట్టాడు..హనుమకొండ కు చెందిన కే అర్ నాగరాజు 1989లో సబ్ ఇన్స్పెక్టర్‌గా పోలీస్ ఉద్యోగంలో చేరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో, ముఖ్యంగా అత్యధికంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ, నిజామాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ క్రమంలోనే 2023 మార్చి నెలలో పదవీ విరమణ పొందారు. ఆ తర్వాత ఖాకీ డ్రెస్ తీసేసి ఖద్దర్ చొక్కా వేసుకున్న నాగరాజు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వర్ధన్నపేట రాఅ రిజర్వుడ్ నియోజక వర్గం నుండి బరిలోకి దింపింది.ఈ నియోకవర్గానికి చెందిన బలమైన నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే అరూరి రమేష్ పై 20,020 ఓట్ల మెజారిటీతో గెలుపొంది రికార్డ్ సృష్టించాడు. మొన్నటి వరకు ఖాకీ పోలీస్ యూనిఫామ్తో క్రమశిక్షణ కలిగిన పోలిస్ అధికారిగా విధులు నిర్వర్తించిన నాగరాజు, ఇప్పుడు ప్రజాప్రతినిధిగా తన మార్క్ చూపుతున్నారు. పోలిస్ అధికారిగా సక్సెస్ సాధించిన ఆయన, పొలిటికల్ లీడర్ గా ఎమ్మెల్యేగా ఎలాంటి మార్క్ చూపిస్తారో చూడాలి..!

## సోమలలో ఉద్రిక్తత

**యదార్థవాది, పుంగనూరు, 15 డిసెంబర్ :** చిత్తూరు పుంగనూరు సోమల పోలీసు స్టేషను వద్ద అర్ధరాత్రి ఉద్రిక్తత నెలకొంది. సోమల మండలం ఆవులపల్లె వద్ద రైతుభేరి బహిరంగ సభకు కరపత్రాల ద్వారా బీసీవైపీ నాయకులు, కార్యకర్తలు రైతులు,ప్రజలను బుధవారం ఆహ్వానిస్తుండగా మంత్రి పెద్దిరెడ్డిని కించపరిస్తే ఉరుకోమని వైసీపీ శ్రేణులు అడ్డుకున్నారు. కరపత్రాలు చించేశారు. సోమల ఎస్ఐ వెంకటనరసింహులు బీసీవై పార్టీ శ్రేణులను సాయంత్రంపోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి రాత్రి 11 గంటలకైనా పంపలేదు. మరోవైపు పోలీసస్టేషన్ ప్రాంతంలో వైసీపీ కార్యకర్తలు భారీగా చేరారు. ఈ క్రమంలో తమ వారిని విడిపించేందుకు రామచంద్రయాదవ్ రాత్రి11.20 గంటల ప్రాంతంలో స్టేషన్‌కు చేరుకున్నారు. వైప్లస్ భద్రతగల ఆయన పోలీసస్టేషన్ లోపలకు రాగా.. మీరెందుకు వచ్చారంటూ పుంగనూరు రూరల్ సీఐ కృష్ణారెడ్డి, సోమల ఎస్ఐ వెంకట నరసింహులు అడ్డుకున్నారు. 'మహిళలను అర్ధరాత్రి వరకు స్టేషనులో ఎలా పెట్టుకుంటారు? ముందు మా వాళ్లను విడుదల చేయండి' అంటూ ఆయన పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేసమయంలో వైసీపీ కార్యకర్తలు రైతుభేరి కరపత్రాలతో లోపలకు చొచ్చుకొచ్చారు. యాదవ్ బయటకు రావాలని నినాదాలు చేశారు. వైసీపీ గూండాలను ఎస్ఐ వెంకటనరసింహులు పిలిపించి గొడవచేయిస్తున్నారని రామచంద్రయాదవ్ ఆరోపించారు. పోలీసుల ముందే.. పోలీసస్టేషన్‌పైనే వారు చేస్తున్న చర్యలను అడ్డుకోలేదంటూ విమర్శించారు. ఆవులపల్లెలో గొడవ చేసిన వారిని వదిలి.. బాధితులైనతమవారు ఇచ్చిన ఫిర్యాదు తీసుకోకుండా పోలీసు స్టేషన్‌లో పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఏదైనా తప్పుంటే తనపై కేసు పెట్టుకోవాలని, ముందు మహిళలను విడుదల చేయాలని డిమాండు చేశారు. తమవాళ్లను విడిచిపెట్టేవరకు తాను వెళ్లేది లేదని భీష్మించుకున్నారు. స్టేషను బయట వైసీపీ వాళ్లు చాలా మంది ఉన్నారని, శాంతిభద్రతల సమస్య వస్తుంది కాబట్టి.. మీరు వెళ్లితే తర్వాత స్టేషన్‌లోని వారినిపంపుతామని పోలీసులు చెప్పినా ఆయన వినలేదు. మూడునెలల తర్వాత అందరి కథ చూస్తామని, ఎవరినీ వదలబోమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు వెళ్లిపోవాలని ఎస్ఐ వెంకటనరసింహులురామచంద్రయాదవ్‌పై వాగ్వాదానికి దిగగా.. ఆయన కూడా ఎస్ఐపై ఆగ్రహంగా మాట్లాడారు. గొడవను సెల్‌ఫోన్లలో చిత్రీకరిస్తున్న వారిని ఎస్ఐ మందలించారు. రామచంద్రయాదవ్‌పై ఎస్ఐ వాగ్వాదానికి వస్తుండగా.. సీఆర్పీఎఫ్ గన్‌మ్యాన్లు అడ్డుతగిలారు. ఏదైనా ఉంటే తమతో మాట్లాడాలని, ఆయనపైకి రావద్దని చెప్పడంతో వారిపైనా ఎస్ఐ ఆగ్రహించారు.

## సాధారణ ఎన్నికలను తలపిస్తున్న సింగరేణి ఎన్నికలు

**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** తెలంగాణలో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి.. కేసీఆర్ సర్కార్‌ను ఆర్థికంగా ఆదుకున్నది ఈ సంస్థ కార్మికులే. ప్రకృతికి విరుద్ధంగా పనిచేస్తూ నల్లబంగారం వెలికి తీస్తున్న కార్మికులు సంస్థ లాభాలను ఏటా పెంచుకుంటూ పోతున్నారు. కరోనా సమయంలోనూ మంచి లాభాలను ఆర్జించారు. దీంతో సంస్థ ఆదాయాన్ని అప్పుగా తీసుకున్న కేసీఆర్ సర్కార్ వాటిని తిరిగి చెల్లించలేదు. మరోవైపు బొగ్గు కొనుగలు బకాయిలు కూడా భారీగా ఉన్నాయి. దీంతో సింగరేణిలో రెండేళ్లుగా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు బీఆర్ఎస్ సర్కార్ భయపడింది. కార్మిక సంఘాల అనేక పోరాటాల తర్వాత ఎట్టకేలకు గుర్తింపు సంఘం ఎన్నికలకు యాజమాన్యం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిసెంబర్ 27న ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో దాదాపు ఆరేళ్ల తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కార్మిక సంఘాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. సాధారణ ఎన్నికలను తలపించేలా మేనిఫెస్టోలు రిలీజ్ చేస్తున్నాయి.సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సందడి మొదలైంది. ఈ నెల 27న ఎన్నికలు జరగనుండగా అందుకు సంబంధించిన ప్రక్రియ ఊపందుకుంది. ఈ ఎన్నికల్లో 11 ఏరియాల్లో 39,748 మంది పర్మినెంట్ కార్మికులు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్, బీఎంఎస్, సీఐటీయూ, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ వంటి సంఘాలు పోటీపడుతున్నా.. ప్రధాన పోటీ మాత్రం ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ మధ్యనే కనిపిస్తోంది. ఈసారి ఎన్నికల్లో ప్రస్తుత గుర్తింపు సంఘం టీబీజీకేఎస్‌కు భంగపాటు తప్పేలా లేదు. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్?సీపీఐ కూటమి అధికారంలోకి రావడం ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీలకు ప్లస్‌పాయింట్. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ కలిసి పోటీ చేసినా.. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో మాత్రం కలిసి పోటీ చేయడం లేదు.ఇక ఎన్నికల నిర్వహణకు కార్మికశాఖ అన్ని ఏర్పాట్లు చేస్తుంది. పోలింగ్ కోసం వివిధ ప్రాంతాల్లో మొత్తం 84 కేంద్రాలు ఏర్పాటు చేయనుంది. కార్పొరేట్ ఏరియాలో ఐదు, కొత్తగూడెంలో ఆరు, ఇల్లెందులో మూడు, మణుగూరులో ఏడు, రామగుండం-1లో 11, రామగుండం-2లో ఆరు, రామగుండం-3లో ఆరు, భూపాలపల్లిలో 9, బెల్లంపల్లిలో 5, మందమర్రిలో 11, శ్రీరాంపూర్ లో 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ రోజు రాత్రే ఓట్లను లెక్కిస్తారు. ఇందుకోసం 12 ఓట్ల లెకింపు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు కార్మికశాఖ తెలిపింది.ఇక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో కార్మిక సంఘాలు ప్రచారంతో హోరెత్తిస్తున్నాయి. భూగర్భ, ఓపెన్‌కాస్టు గనులపై గేట్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నాయి. కార్మికులు ఎక్కువగా ఉండే ఏరియాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తున్నాయి. తాము గతంలో ఏం చేశాము.. ఇప్పుడు గెలిపిస్తే ఏం చేస్తామో వివరిస్తున్నారు. ప్రస్తుత సంఘం టీబీజీకేఎస్ పాలనలో సింగరేణి ఎలా అప్పుల్లో కూరుకుపోయింది. కార్మికుల హక్కులు ఎలా హరిస్తుంది, గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఫల్యాలను వివరిస్తున్నారు. దీంతో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రచారం సాధారణ ఎన్నికలను తలపిస్తోందిసింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రక్రియ ఊపందుకున్నప్పటికీ అసలివి జరుగుతాయా? అన్న సందేహాలు కూడా నెలకొన్నాయి. కొన్ని సంఘాలు కోర్టుకు వెళ్లి ఎన్నికలను వాయిదా వేయించే ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో ఆ పార్టీ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ గతంలో ఎన్నికల వాయిదాకు అనేక ప్రయ త్నాలు చేసింది. తాజాగా గెలిచే అవకాశం లేనందున ఎన్నికలు వాయిదా వేయించడానికి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.

## సీతక్క ఊరికి బస్సు

**యదార్థవాది, వరంగల్, 15 డిసెంబర్ :** గిరిజన ప్రాంతాల్లో వసతుల విషయంలో ప్రభుత్వాలు చెబుతున్న గణాంకాలకు.. వాస్తవ పరిస్థితికి అస్సలు పొంతన ఉండదు. ఇప్పటికీ రవాణా కష్టాల్లో బతుకు బండి లాగిస్తున్న గ్రామాలు ఎన్నో ఉన్నాయి. సరైన రోడ్డు ఉండదు. మౌలిక వసతులు సైతం గిరిజనులు ఎరుగరు. ప్రభుత్వాలు మాత్రం అంత సవ్యంగా ఉన్నట్లు చెబుతుంటారు. అయితే ప్రజా ప్రతినిధులు దృష్టిసారించే గ్రామాలు మాత్రం అభివృద్ధి చెందుతున్నాయి. ఈ కోవలోకి వస్తుంది జగ్గన్నపేట గ్రామం. మొన్నటి వరకు ఆ ఊరు ఎక్కడ ఉందో తెలియనట్టుగా అధికారులు ఉండగా.. ఇప్పుడు ఉరుకులు పరుగులు పెట్టి ఆ గ్రామం పై ప్రత్యేక ఫోకస్ పెడుతున్నారు. మంత్రి సీతక్క సొంత గ్రామం కావడమే అందుకు కారణం.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడోసారి సీతక్క గెలుపొందిన సంగతి తెలిసిందే. రేవంత్ క్యాబినెట్లో ఆమె మంత్రి అయ్యారు కూడా. అటు కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని కల్పించిన సంగతి తెలిసిందే.అయితే మంత్రి సీతక్క స్వగ్రామానికి రోడ్డు మార్గం ఉన్నా ఆర్టీసీ బస్సులు నడపడం లేదు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో ఆర్టీసీ అధికారులు స్పందించారు. రూట్ సర్వే చేశారు. బస్సు నడిపేందుకు నిర్ణయించారు. దీనిపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సీతక్క విపక్షంలో ఉన్నప్పుడు ఏనాడు ఆర్టీసీ అధికారులు స్పందించిన దాఖలాలు లేవు. చాలాసార్లు బస్సు సౌకర్యం కల్పించాలని ఆమె అడిగిన అప్పటి ప్రభుత్వం పెద్దగా స్పందించలేదు. ఇప్పుడు సీతక్క మంత్రి కావడంతో స్పందించాల్సిన అనివార్య పరిస్థితి ఎదురైంది. దీంతో జగ్గన్నపేట గ్రామస్తులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళలు తమకు ఉచిత బస్సు సౌకర్యం కలుగుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు సౌకర్యానికి విశేష స్పందన లభిస్తోంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల వారు సైతం తమ రూట్లో బస్సులు వేయాలని విజ్ఞప్తులు చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఆచితూచి నిర్ణయం తీసుకుంటోంది.

డాక్టర్ రామచంద్రునాయక్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియమించడం పట్ల ఆదివాసి నాయక్ పోడు జిల్లా ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ నాయకులు దబ్బ శ్రీను హర్షం వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రామచంద్రునాయక్ కు అసెంబ్లీలో విప్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## భద్రతా వలయంలోకి భారత పార్లమెంట్ భవనం



**యదార్థవాది, న్యూఢిల్లీ, డిసెంబర్ 15:** ఢిల్లీలోని భారత పార్లమెంట్ భవనం భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది. మొన్న జరిగిన భద్రతా ఉల్లంఘన ఘటనతో కేంద్ర బలగాలు అలర్ట్ అయ్యారు. ఈ మేరకు పార్లమెంట్ ఆవరణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఢిల్లీలోని భారత పార్లమెంట్‌లో భారీ భద్రతా లోపం బయటపడిన విషయం తెలిసిందే. బుధవారం శీతాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో జీరో అవర్‌లో ఇద్దరు ఆగంతకులు లోక్‌సభ లోకి ప్రవేశించి హంగామా సృష్టించారు. కలర్ స్మోక్ వదిలి ఎంపీలను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ ఘటనతో కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ భవనం వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది.ఇందులో భాగంగానే పార్లమెంట్ ప్రాంగణంలో కేంద్ర బలగాలు పహారా కాస్తున్నారు. మళ్లీ ఎవరూ ఇలాంటి భద్రతా ఉల్లంఘనలకు పాల్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. భవనం చుట్టు భద్రతా సిబ్బంది డేగ కళ్లతో పహారా కాస్తున్నారు. అక్కడికి వస్తున్న వారిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పార్లమెంట్ భవనం ఎంట్రీ పాయింట్ వద్ద పోలీసుల భద్రత విధుల్లో ఉన్న వీడియో ఏఎన్ఐ ట్విట్టర్‌లో పోస్టు చేసింది.

## గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె



**యదార్థవాది, జగిత్యాల, 15 డిసెంబర్ :** తపాలా శాఖలోని గ్రామీణ డాక్ సేవక్ ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా నాల్గవ రోజు శుక్రవారం జగిత్యాల హెడ్ పోస్ట్ ఆఫీస్ ముందు వివిధ గ్రామాల ఉద్యోగులుధర్నా నిర్వహించారు. 7వ వేతన సవరణ సంఘం ఇచ్చిన నివేదికలో ఉన్న డిమాండ్ లు అన్ని అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు 8గంటల పని భారం కల్పించి సివిల్ స్టేట్స్ హోదా కల్పించాలనిడిమాండ్ చేశారు. 12,24,36 సర్వీస్ ఉన్న ఉద్యోగులకు ఇంక్రిమెంట్. ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమలేశ్ చంద్ర కమిటీ సూచించిన అంశాలు అన్ని యదా విదిగా అమలు చేయాలని కోరారు.

కమిటీ నివేదిక ఇచ్చి 7 సంవత్సరాలు గడిచినప్పటికి అమలుకు నోచుకోలేదని అన్నారు. దేశ వ్యాప్తంగా నిరవదిక సమ్మెను ఇంకా ఉధృతం చేస్తామని, న్యాయమైన డిమాండ్లు సాధించేవరకు సమ్మె విరమంచబోమని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు కాలగిరి శ్రీనివాసరెడ్డి, రమపతిరావు, చెంగలి గంగాధర్, రాజేందర్, జ్ఞానేశ్వర్, చాంద్, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్, రాజశేఖర్, గణేష్,రాజేశం, కొండయ్య, మాణిక్యం, ప్రసాద్, జహురుద్దీన్, రౌత్ నరసయ్య, బొజ్జ నరసయ్య, ధర్మపురి రమేష్, చిక్రమ్ భీమ్ రావు 100 మందికి పైగా గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో చిరు వ్యాపారుల ఆందోళన

**యదార్థవాది, జగిత్యాల, 15 డిసెంబర్ :** జగిత్యాల పట్టణంలో పాత బస్టాండ్ సమీపంలో ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలను మున్సిపల్ సిబ్బంది శుక్రవారం తొలగించారు.దీంతో చిరు వ్యాపారులు ఆందోళనకు దిగారు. గత కొన్నేళ్లుగా దుకాణాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నా మని, తమ దుకాణాలు తొలగించటంతో ఉపాధి లేకుండా పోయిందని చిరు వ్యాపారం చేసుకునేమహిళలుఆవేదన వ్యక్తం చేశారు.ట్రాఫిక్నిబంధనల పేరిట దుకాణాలు తొలగించడం అన్యాయమని పేర్కొంటూ, మాకు ఉపాధి అవకాశాలు కల్పించాలని జగిత్యాల మున్సిపల్ అధికారులను మహిళలు కోరుతున్నారు.

ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

## శబరి మలైలో భక్తులకు సౌకర్యం కల్పించాలి

### ఎమ్మెల్యే రాజా సింగ్

**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** శబరిలో తెలంగాణ భవన్ ఓపెన్ చేయాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ డిమాండ్ చేసారు. సీఎం రేవంత్ కేరళ సీఎంతో మాట్లాడి అయ్యప్ప స్వామి భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చూడాలి. తెలంగాణ నుంచి శబరి వెళ్తున్న అయ్యప్ప స్వామి భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడి ప్రభుత్వం అక్కడికి వెళ్ళే భక్తులను దోచుకుంటుందని అన్నారు. భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అవసరం అయితే వారికోసం అక్కడ తెలంగాణ భవన్ ఏర్పాటు చేయాలని అయన అన్నారు.

## పలు దేవాలయాలలో చోరీలు

**యదార్థవాది, ఖమ్మం, 15 డిసెంబర్ :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని పలు దేవాలయాల్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు.రాత్రి నేలకొండపల్లి మండలంలోని కొత్త కొత్తూరు గ్రామంలోని అంజనేయ స్వామి ఆలయంలోకి ప్రవేశించిన దుండగులు హుండీని తెరచి దోచుకెళ్లారు. అందులో ఉన్న 50 వేల నగదును ఎత్తుకెళ్లారు.మండలంలో పలు దేవాలయాల్లో వరుస చోరీలు జరగడంపై గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.రాత్రి జరిగిన ఘటన పై కేసు నమోదు చేసిన పోలీసులు దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## మాణిక్ బండారు గ్రామంలో ఉద్రిక్తత, లాఠీ చార్జ్

**యదార్థవాది, ఆర్మూరు, 15 డిసెంబర్ :** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం మాణిక్ బండారు గ్రామంలో అర్ధరాత్రి క్షుద్ర పూజలు కలకలం రేపాయి. కొందరు వ్యక్తులు, క్షుద్ర పూజలు చేస్తున్నారని గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

అయితే, పోలీసులు మత్రం సమాచారం ఇచ్చిన గ్రామస్థులపైనే కేసు బనాయించారని స్థానికులు ఆరోపించారు. పైగా గ్రామంలో లాఠీ చార్జ్ చేసారని మండిపడ్డారు. అర్ధరాత్రి 12:30 గంటలకు వందల సంఖ్యలో ఉన్న గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టే పరిస్థితి ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. క్షుద్ర పూజలను ప్రోత్సహించే పోలీసులు పై ఉన్నతాధికారులు వారిపై కఠిన చర్య తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వంట గ్యాస్ సిలెండర్ అంశంపై మంత్రి ఉత్తమ్ సమీక్ష

**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** నిర్వహించిన నీటి పారుదల, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం నాడు సచివాలయంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావ్, సివిల్ సప్లయ్ కమిషనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. త్వరలో మహాలక్మి పథకం కింద 500 రూపాయలకు వంట గ్యాస్ సిలెండర్ ఇచ్చే అంశంపై మంత్రి చర్చించారు. రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణ.. రేషన్ లబ్దిదారులకు నాణ్యమైన బియ్యం సరఫరా అంశాన్ని మంత్రి చర్చించారు.

## వెన్ను పొడిచినోళ్ల సంగతి తేలుస్తా

**యదార్థవాది, మహబూబాబాద్, 15 డిసెంబర్ :** మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాస్ వార్నింగ్ ఇచ్చారు.శుక్రవారం మీడియాతో అయన మట్లాడారు. పార్టీ లో ఉండి ఎవ్వడు ఏ మోసం చేసిండో చూపిస్తా. ఆర్రెడీ 55 సంవత్సరాలు క్రాస్,, ఇంకా నన్ను ఏం చేస్త్రార బై అంటూ మండిపడ్డారు. ఇక ఒక్కొక్కడిని ఆట ఆడుకుంటా... వేట మొదలైంది.

కెసిఆర్ హాస్పిటల్ లో ఉండి బుక్స్ చదువుతున్నాడు, భవిష్యత్తు ఎలా చెయ్యాలని. శంకర్ నాయక్ , కెసిఆర్ ఒక్క కార్తె లోనే పుట్టాం బిడ్డ. కార్యకర్తలను కాపాడుకునే సత్తా నాకు పుష్కలంగా ఉందని అన్నారు. రాత్రి 12 గంటలకు ఆపద వచ్చిన ఫోన్ చేయండి వస్తా. నీకు ధైర్యం ఉంటే నా కార్యకర్తను ముట్టుకో, తర్వాత ఏమైతదో చూసుకో. ఇన్నిరోజులు ఎమ్మెల్యే పదవి ఉంది కాబట్టే అలోచించాను, ఇప్పుడు మనల్ని ఆపేటోడు లేడు. ఒక్క అయ్యా అవ్వకు పుట్టి ఉంటే, నేను చేసిన తప్పులను నిరూపించాలని నాపై ఆరోపణలు చేసిన వారికీ సవాల్ చేసిన కానీ ఎవ్వడు రాలే దని అన్నారు. మనం ఎవ్వరి జోలికి పోవొద్దు, మన జోలికి వస్తే వదిలిపెట్టొద్దు. కార్యకర్తకు ఆపద వస్తే మెరుపు వేగంతో వస్తా... మీకు అండగా నిలబడుతా నని అన్నారు.

## రైస్ మిల్లులపై కొనసాగుతున్న ఐటి దాడులు

**యదార్థవాది, మిర్యాలగూడ, 15 డిసెంబర్ :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలోని రైస్ మిల్లులపై ఐటి దాడులు రెండో రోజు కొనసాగుతున్నాయి. గత నెలలో.. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ పలు రైస్ మిల్లులతోపాటు.. మిల్లర్ ఓనర్ల ఇళ్లలోనూ దాడులు జరిగిన విషయం తెలిసిందే. గతంలో.. అధికార బీఆర్ఎస్ పార్టీ కాంట్రాక్టర్ ఇంటిపై వరస దాడులు జరిగాయి.

అప్పట్లో.. 8 కోట్ల నగదు సహ కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. నెల రోజుల వ్యవధిలోనే.. మళ్లీ ఐటీ అధికారుల దాడులు కలకలం రేపాయి. మిర్యాలగూడలోని సాగర్ రోడ్డు, ఖమ్మం రోడ్లలో గల రైస్ మిల్లులపై ఏకకాలంలో దాడులు జరిగాయి. ఆరు బృందాలుగా ఏర్పడి.. గురువారం మధ్యాహ్నం నుండి సూర్య, సాయి జయలక్ష్మి, వైష్ణవి, సాంబశివ,ఆర్ ఎస్వి రైస్ రైస్ మిల్లుల్లో విస్తృతంగా సోదాలు జరుపుతున్నారు. రైస్ మిల్లుల్లో రికార్డులు తనిఖీలు.. బ్యాంకు లావాదేవీలు ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలిస్తున్నారు.

జీరో టికెట్ ను తీసుకుని సంస్థకు సహకరించాలని ఆయన కోరారు. మహిళలకు జీరో టికెట్ల జారీపై క్షేత్ర స్థాయి అధికారులతో సాయంత్రం టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వర్చువల్ గా సమావేశం నిర్వహించారు. "ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యానికి మహిళ నుంచి మంచి స్పందన వస్తోంది. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రశాంతంగా ఈ పథకం అమలవుతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు సాఫ్ట్ వేర్ ను సంస్థ అప్ డేట్ చేసింది. ఆ సాఫ్ట్ వేర్ ను టిమ్ మెషిన్లలో ఇన్ స్టాల్ చేయడం జరుగుతోంది. మెషిన్ల ద్వారా శుక్రవారం నుంచి జీరో టికెట్లను సంస్థ జారీ చేస్తుంది. మహిళా ప్రయాణికులకు తమ వెంట ఆధార్, ఓటరు, తదితర గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలి. స్థానికత ధృవీకరణ కోసం వాటిని కండక్టర్లకు చూపించి.. విధిగా జీరో టికెట్లను తీసుకోవాలి. ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన ఈ పథకాన్ని.. మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్లు ఉపయోగించుకోవాలి." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ సూచించారు.మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యం సమర్థవంతంగా అమలయ్యేందుకు ప్రతి ఒక్కరూ సంస్థకు సహకరించాలని కోరారు. అతి తక్కువ సమయంలోనే జీరో టికెట్ కోసం సాఫ్ట్ వేర్ ను అప్ డేట్ చేసి.. అందుబాటులో తీసుకువచ్చిన



టీఎస్ఆర్టీసీ అధికారులను ఈ సందర్భంగా సజ్జనార్ అభినందించారు. ఈ సమావేశంలో టీఎస్ఆర్టీసీ సీఓఓ డాక్టర్ రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఆపరేషన్స్) ముని శేఖర్, సిటీఎం జీవన్ ప్రసాద్, సీఈఐటీ రాజశేఖర్, ఐటీ ఏటీఎం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు."సికింద్రాబాద్-పటాన్ చెరు మార్గంలో ఎలక్ట్రిక్ మెట్రో ఏసీ బస్సులను యూఖీఅ వాడకంలోకి తెచ్చింది. శుక్రవారం నుంచి ఈ బస్సులు ప్రారంభమయ్యాయి. ఈ రూట్ లో ప్రతి 24 నిమిషాలకో ఏసీ మెట్రో బస్సు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. 219 రూట్ నెంబర్ గల ఈ బస్సులు.. పారడైస్, బోయిన్ పల్లి, బాలానగర్, కూకట్ పల్లి మీదుగా పటాన్ చెరు చేరుకుంటాయి. తిరిగి అదే మార్గంలో సికింద్రాబాద్ కు వస్తాయి. ఈ మార్గంలో ప్రయాణించే వారందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోండి" అని టీఎస్ఆర్టీసీ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది.

## శబరిమలలో భక్తుల ఆందోళన

**తిరువనంతపురం, డిసెంబర్ 15:** శరణు అయ్యప్పా అంటూ ఆ శబరిగిరీశుని దర్శిస్తే భక్తుల బాగోగులు ఆ స్వామి చూసుకుంటారనీ.. పంపానదిలో స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.. కానీ ఆ స్వామివారి దర్శనానికి వెళ్లిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా భక్తులు రావడం.. అదే సమయంలో అధికారులు, ఆలయసిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజూ లక్ష మందికి పైగా భక్తులు స్వామి దర్శనానికి వస్తున్నారు. శబరిమలకు భక్తులు పోటెత్తడంతో తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో...అధికారులు పంబాకు వెళ్లే వాహనాలకు అనుమతి నిరాకరించారు . ఫలితంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు రోడ్డుపైన నిరసనకు దిగారు. ఎరుమెలి-పంబా రోడ్డుపై అయ్యప్ప పాటలు పాడుతూ ఆందోళన నిర్వహించారు. పంబాకు వాహనాలు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని... అయ్యప్ప భక్తులతో ఆందోళనను విరమింపజేశారు. భక్తుల రద్దీ అదుపులోకి వచ్చాక వాహనాలను అనుతిస్తామని హామీ ఇవ్వడం తో భక్తులు వెనక్కితగ్గారు. భక్తుల ఆందోళనలపై కేరళ దేవాదాయ శాఖ మంత్రి కే రాధాకృష్ణన్ స్పందించారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించామన్న ఆయన, భక్తుల కోసం ఆర్టీసీ బస్సులను సైతం వినియోగిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆన్లైన్ సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని యాత్రికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దీంతో స్వామి దర్శనానికి 18 నుంచి 24 గంటల పడుతోంది. క్యూలైన్‌లో నిరీక్షించలేక పలువురు యాత్రికులు దర్శనం చేసుకోకుండానే వెనుదిరుగుతున్నారు. పందళంలోని వలియకోయికల్ ఆలయానికి చేరుకుని నెయ్యి అభిషేకం చేసి వెనక్కి వెళ్లిపోతున్నారు. దర్శనం చేసుకోకుండా తిరిగి వెళ్లిపోతున్న వారిలో ఏపీ, కర్ణాటక, తమిళనాడుకు చెందిన భక్తులు ఎక్కువగా ఉన్నారు. ఈ ఘటనపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వంతో మాట్లాడి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారాయన.వారం రోజులుగా శబరిమలలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ట్రావెన్‌కోర్ అధికారు లు-పోలీసుల మధ్య సమన్వయ లోపం వల్లే ఈ పరిస్థితి తలెత్తిం దనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పదునెట్టాంబడి దగ్గర భక్తులు నెమ్మదిగా కదలడం.. 18 మెట్ల దగ్గర పోలీసులు లేకపోవడం.. కేరళ పోలీసులకు.. దేవస్థానం అధికారులకు సమన్వయం లేకపో వడం వల్లే సజావుగా దర్శనం జరగడం లేదని భక్తులు మండిపడుతున్నారు.

## ఎంహెచ్ ఆర్డీలోనే సీఎంవో క్యాంప్ ఆఫీస్

**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రేవంత్ రెడ్డి వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక పరమైన అంశాలతోపాటు.. అభివృద్ధి తదితర విషయాలపై, కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రకటించిన హామీలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమావేశమవుతున్నారు. ఈ తరుణంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలి రోజు సీఎం రేవంత్ రెడ్డి.. మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల గురించి మాట్లాడారు. పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో కౌన్సిల్ సమావేశాలు.. ఇప్పుడు ఉన్న అసెంబ్లీలో శాసనసభ జరుగు తుందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ఉండబోతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. అందరూ అనుకున్నట్లుగానే.. ఎంసీహెచ్ఆర్డిఐలో ఉన్న ఖాళీ స్థలంలో తన క్యాంపు ఆఫీస్ కార్యాలయం ఉంటుందని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటాయించిన జ్యోతిబాపూలే ప్రజా భవన్‌లో ఇంకో బిల్డింగ్ ఉందని.. అది మరో మంత్రికి కేటాయిస్తారని తెలిపారు.రాయదుర్గం ? శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో పనుల విస్తరణ, అలైన్ మెంట్ తదితర విషయాలపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. టెండర్లను నిలిపివేయాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రో విస్తరణ పనులపై కూడా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాయదుర్గం నుంచి ఏయిర్పోర్ట్ వరకు మెట్రో ఉపయోగకరంగా ఉండదని.. మరోరూట్‌లో మెట్రో ప్లాన్ చేస్తామంటూ వివరించారు. హైదరాబాద్ మెట్రో పనులపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇందుకు బదులుగా రెండు ప్రత్యామ్నా యాలను సూచించారు. చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, జల్‌పల్లి, విమానాశ్రయం రూట్‌తో పాటూ చాంద్రాయణగుట్ట, బార్కాస్, పహాడీషరీఫ్, శ్రీశైలం మార్గాన్ని అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. ఇందులో ఏది ఖర్చు తక్కువైతే దానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## అయోధ్య ట్రస్ట్‌కు 3 వేల కోట్ల మిగులు నిధులు

**లక్నో, డిసెంబర్ 15:** ఉత్తర్‌ప్రదేశ్ లోని అయోధ్యలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రామాలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. రామమందిర ప్రాణప్రతిష్ఠకు గడువు సమీపిస్తుండటంతో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ నెలా చివరి నాటికి గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణ పనులు పూర్తవుతాయని రామాలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా వెల్లడించారు. గుడి నిర్మాణానికి, భక్తులకు సౌకర్యాల కల్పనకుఇప్పటి వరకు రూ.900 కోట్లకు పైగా ఖర్చు చేశామని అయోధ్య ట్రస్ట్ కోశాధికారి గోవింద్ దేవగిరి వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు ఇచ్చిన విరాళాలతో ట్రస్టుకు కుబేరుని ఆశీర్వాదం ఉందనన్నారు. తమ వద్ద ఇంకా రూ.3 వేల కోట్ల మిగులు నిధులు ఉన్నాయిని తెలిపారు. ప్రతి ఏటా శ్రీరామనవమి రోజున గర్భగుడిలోని విగ్రహాలపై సూర్యకిరణాలు నిరంతరాయంగా ప్రసరించేలా ఆలయం శిఖరంపై ఓ ప్రత్యేక నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. నిపుణుల పర్యవేక్షణలో బెంగళూరులో ఈ నిర్మాణాన్ని రూపొందిస్తున్నారు. దీనికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూర్కీ, పుణెలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా అందిస్తోంది. జనవరి 22న జరిగే ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి భక్తులు భారీగా తరలివస్తారని ఆలయ ట్రస్టు భావిస్తోంది. భక్తుల సౌకర్యార్థం ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అయోధ్యలో వేర్వేరుచోట్ల 10 పడకల ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నారు. ప్రాణప్రతిష్ఠ సమయంలో 12 వేల నుంచి 15 వేల మంది అయోధ్యలో బస చేసేందుకు వీలుగా ఆలయ ట్రస్టు ఏర్పాట్లు చేస్తోంది. సాధువులు సహా తాము ఆహ్వానించిన ప్రముఖులందరికీ అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నాం. వేర్వేరు బృందాలకు ఈ బాధ్యతలు అప్పగించాం అని వివరించారు. జనవరి 22న ఆలయ ప్రారంభోత్సవం జరగనుంది. జనవరి 20-24 మధ్య జరిగే విగ్రహ ప్రాణప్రతిష్ఠ, ప్రారంభోత్సవ వేడుకలకు ప్రధాని మోడీ కూడా హాజరవుతారు. అయితే ప్రధాని ఏ రోజున స్వామివారి సేవలో పాల్గొంటారన్న అంశంపై ప్రధాని కార్యాలయం స్పష్టమైన సమాచారం ఇవ్వాల్సి ఉంది.

అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిరాన్ని సందర్శించే భక్తులు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జన్మభూమి కాంప్లెక్స్‌లో మరో 7 ఆలయాలను దర్శించుకోవచ్చు. ఇక ఈ కార్యక్రమంలో పాల్గొనాలని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ పోస్టు ద్వారా అందరికీ ఆహ్వానాలు పంపుతున్నారు. దీనికి ముఖ్య అతిథిగా ప్రధాని మోడీ వస్తున్నారు. ఆయనతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వీరితో పాటు పలువురు ప్రముఖులకు ఆహ్వానాలు పంపుతున్నారు.

జాబితాలో సినీరంగం నుంచి అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్ తో పాటు ఇతర ప్రముఖులు ఉన్నారు. అలాగే పారిశ్రామిక రంగం నుంచి రతన్ టాటా, ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీ లాంటి ప్రముఖులు, భారత్ క్రికెట్ రూపురేఖలు మార్చిన దిగ్గజ క్రికెటర్లలో సచిన్, విరాట్ కోహ్లి లాంటి ప్రముఖులకు ఆహ్వానాలు అందినట్లు తెలుస్తోంది. ఏడు ధ్వజ స్తంభాల బరువు సుమారు 5,500 కిలోలు. రామమందిరం చుట్టూ 800 మీటర్ల పొడవున నిర్మిస్తున్న రింగ్ రోడ్డు చివరి దశలో ఉంది. మరోవైపు ప్రాకారాలలో నుంచే కాకుండా రింగ్‌రోడ్డు మార్గం నుంచి కూడా ఆలయాన్ని సందర్శించవచ్చు. ఆలయంలోని నేలను పాలరాతితో తీర్చిదిద్దుతున్నారు. 60 శాతం మేరకు ఫ్లోర్‌లో మార్బుల్‌ను అమర్చారు.



**యదార్థవాది, తిరుమల, 15 డిసెంబర్ :** తిరుమల శ్రీవారి దర్శనార్థం ప్రముఖ బాలీవుడ్ నటి దీపికా పదుకుణే తిరుమలకు చేరుకున్నారు.. గురువారం రాత్రి అలిపిరి కాలిబాట మార్గం గుండా గోవింద నామ స్మరణ చేస్తూ సామాన్య భక్తులతో కలిసి ముదున్నర గంట పాటు నడుచుకుంటూ బాలీవుడ్ నటి దీపికా పదుకుణే తిరుమలకు చేరుకున్నారు. నడక మార్గంలో నడుచుకుంటూ వస్తున్న దీపికా పదుకుణేతో భక్తులు సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపించారు.. అనంతరం తిరుమలలోని రాధేయం అతిథి గృహం చేరుకున్న దీపికా పదుకుణే, ఇవాళ రాత్రి తిరుమలలో బస చేసి, శుక్రవారం ఉదయం స్వామి వారి సుప్రభాత సేవలో, విఐపి విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకున్నారు.

## జీవో 45 రద్దు చేయాలని విద్యార్థుల ర్యాలీ

**యదార్థవాది, హైదరాబాద్, 15 డిసెంబర్ :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 45ను రద్దు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీలోని మెయిన్ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా బహుజ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల సంజయ్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వ ఏర్పాటు నిరుద్యోగుల విజయం అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితిని 58 సంవత్సరాల నుంచి 61 సంవ త్సరాలకు పెంచడం వల్ల విద్యార్థి నిరుద్యోగులకు, ప్రభుత్వ ఖజా నాకు విపరీతంగా నష్టం వాటిల్లుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ వయసులో వచ్చే జీతంతో నలుగురి నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం లో ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా వయోపరిమితిని పెంచాలని కోరిన దాఖలాలు లేవని అన్నారు. టీఎస్పీఎస్సీ గ్రూప్4 ఉద్యోగాలను ఆటానమస్ బాడీ కలిగిన యూనివర్సిటీలకి అప్పగించాలని కోరారు.

## మావోయిస్టు ప్రభావిత 70 ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘా

**యదార్థవాది, ములుగు, 15 డిసెంబర్ :** తెలంగాణ - చెత్తిస్ గడ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో పోలిస్ నిఘా ఏర్పాటు చేసారు. దానికి కమాండ్ కంట్రోల్ వెంకటాపురం మండలంలో ఏర్పాటు చేసారు. ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలాం సీసీ కెమెరా నిఘా నేత్రాలను ప్రారంభించారు. వెంకటాపురం, వాజేడు మండలాల్లో 70 ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు.

## నర్సీపట్నంలో కేంద్ర ఎన్నికల ప్రతినిధులు

**యదార్థవాది, నర్సీపట్నం, 15 డిసెంబర్ :** నర్సీపట్నం నియోజకవర్గంలోని ఓట్ల నమోదుపై ప్రత్యేక పరిశీలనకు నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయానికి ఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల ప్రతినిధులు చేరుకున్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ ఆనంద్, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా అండర్ సెక్రెటరీ ఎన్.హేచ్ లవకుష్ యాదవ్ లు అక్కడికి వచ్చారు.

రానున్న సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలన నిమిత్తం శుక్రవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నం కేంద్ర ఎన్నికల కమిషన్ ఉన్నతాధికార బృందం వచ్చింది. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, నర్సీపట్నం ఆర్డీఓలతో పాటు, బీయల్ఓ లతో ఎలక్షన్ కమీషన్ ముఖ్య కార్యదర్శి అరవింద్ ఆనంద్,అండర్ సెక్రెటరీ లవ్ కుశ్ యాదవ్ అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి సమీక్ష చేసారు.

## ఋషికొండకు చేరుకున్న కేంద్ర బృందం

**యదార్థవాది, విశాఖ, 15 డిసెంబర్ :** ఋషికొండకు కేంద్ర పర్యవరణ అటవీశాఖ మంత్రిత్వ శాఖ కమిటీ చేరుకుంది. ఋషికొండ పై నిర్మాణాలను కేంద్ర పర్యవరణ అటవీశాఖ మంత్రిత్వ శాఖ కమిటీ పరిశీలించింది. మూడు రోజులు పాటు విశాఖలోనే ఉండి నిర్మాణాలను పరిశీలించనుంది.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన తుమ్మల

(మొదటి పేజీ తరువాయి భాగం)

నాగేశ్వర రావు నేడు డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవీ స్వీకార కార్యక్రమానికి మంత్రి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి, ఉద్యానవన శాఖ కమీషనర్ హనుమంత రావు, సత్య శారద లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు మంత్రి కి శుభాకాంక్షలందచేశారు.

# 'సలార్'.. మైత్రి నైజాం కోరికలు



ఈ క్రమంలోనే సలార్ మూవీని నైజాంలో డిస్ట్రిబ్యూట్ చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ సలార్ మూవీ టికెట్ రేట్లు పెంచుకోవడానికి, అలాగే స్పెషల్ షోస్ పర్మిషన్ కోసం తెలంగాణ ప్రభుత్వానికి అభ్యర్థించింది. టాలీవుడ్ అగ్ర హీరో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'సలార్' మూవీ మరో ఎనిమిది రోజుల్లో థియేటర్స్ లో సందడి చేయబోతోంది. ఈ సినిమా కోసం ఫ్యాన్స్ తో పాటు సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్, సాంగ్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచేశాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లోనూ సలార్ ని భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలోనే సలార్ మూవీని నైజాంలో డిస్ట్రిబ్యూట్ చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ సలార్ మూవీ టికెట్ రేట్లు పెంచుకోవడానికి, అలాగే స్పెషల్ షోస్ పర్మిషన్ కోసం తెలంగాణ ప్రభుత్వానికి అభ్యర్థించింది. ఆ అభ్యర్థనలను పరిశీలిస్తే.. సింగిల్ స్క్రీన్స్ తో పాటు మల్టీప్లెక్స్ లలో టికెట్ ధర రూ.100 పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలి.

నైజాం అంతటా ఉదయం నాలుగు గంటల నుండి ప్రారంభమయ్యే షోలతో కలిపి మొదటి రోజు ఆరు షోలకు అనుమతి ఇవ్వాలి. అలాగే సెలెక్టెడ్ స్క్రీన్స్ లో స్పెషల్ షోస్ అంటే ఫస్ట్ డే ఎర్లీ మార్నింగ్ ఒంటిగంటకే షో వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలి.. అని కోరుతున్నారు. కాగా మైత్రి మూవీ మేకర్స్ అభ్యర్థనలకు ప్రభుత్వం నుంచి ఇంకా అనుమతి రావాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి ఆమోదం పొందిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా సలార్ బుకింగ్స్ ఓపెన్ అవుతాయి. బాహుబలి తరువాత సరైన సక్సెస్ చూడని ప్రభాస్ కు ఈ సినిమా తప్పకుండా క్లీన్ హిట్ ఇస్తుందేమో అని ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. కానీ సినిమా ప్రమోషన్స్ విషయంలో మాత్రం ఎందుకో చిత్ర యూనిట్ కాన్ఫిడెంట్ గా లేదనే కామెంట్స్ అయితే వస్తున్నాయి. సెకండ్ ట్రైలర్ లేదని, ప్రీ రిలీజ్ ఈవెంట్, ఇంటర్వ్యూలు కూడా ఉండవని రూమర్స్ వస్తున్నాయి. మరి ఈ గాసిప్స్ పై చిత్ర యూనిట్ ఏమైనా క్లారిటీ ఇస్తుందో లేదో చూడాలి.

హెూంబలే ఫిలిమ్స్ పతాకంపై అత్యంత సుమారు రూ.250 కోట్ల భారీ బడ్జెట్ తో రూపొందిన ఈ సినిమాలో ప్రభాస్ సరసన శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. పృధ్వీరాజ్ సుకుమారన్, శ్రేయ రెడ్డి, జగపతి బాబు, ఈశ్వరి రావు తదితరులు నటించారు కీలక పాత్రల్లో నటించారు. రవి బస్రూర్ సంగీతం అందించిన ఈ చిత్రానికి భువన గౌడ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. రెండు భాగాలుగా రాబోతున్న సలార్ పార్ట్- 1 సీజ్ ఫైర్ పేరుతో రిలీజ్ కానుంది.

# శ్రీలీల 'ఓ మై బేబీ'.. గ్లామర్ డోస్ మరో లెవెల్



ఇక సోషల్ మీడియాలో శ్రీలీల మరోసారి ఈ పాటను ట్రెండ్ అయ్యే తరహాలో రీల్ చేసింది. స్టైలిష్ గ్లామరస్ డ్రెస్ లో అమ్మడు చాలా క్యూట్ గా ఆ పాటకు తన హావభావాలు చూపిస్తూ ఆకట్టుకుంది. గ్లామరస్ బ్యూటీగా తనకంటూ ఒక స్పెషల్ క్రేజ్ అందుకుంటున్న శ్రీలీల ఇప్పుడు మహేష్ బాబుతో గుంటూరు కారం అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై అంచనాలు అయితే మామూలుగా లేవు. తప్పకుండా సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది అనేలా ఫ్యాన్స్ అయితే ఎంతో నమ్మకంతో ఉన్నారు. అదేవిధంగా కొన్ని ట్రోల్స్ వస్తున్నప్పటికీ కూడా ఈ సినిమా మాత్రం తప్పకుండా బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అవుతుంది అనే వాళ్లు కూడా ఉన్నారు. అయితే సినిమాపై హీరోయిన్ శ్రీలీల చాలా నమ్మకం అయితే పెట్టుకుంది. ఇందులో ఆమె పాత్ర కూడా చాలా అందంగా ఉండబోతున్నట్లు ఇటీవల విడుదలైన పోస్టర్లు సాంగ్స్ విజువల్స్ చూస్తేనే అర్థమవుతుంది.

రీసెంట్ గా గుంటూరు కారం సినిమాకు సంబంధించిన రెండవ పాట ఓ మై బేబీ విడుదలైన విషయం తెలిసిందే. ఈ పాట ఓ వర్గం వారికి బాగానే నచ్చింది. మరికొందరి మాత్రం భిన్నమైన స్థాయిలో అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో శ్రీలీల మరోసారి ఈ పాటను ట్రెండ్ అయ్యే తరహాలో రీల్ చేసింది. స్టైలిష్ గ్లామరస్ డ్రెస్ లో అమ్మడు చాలా క్యూట్ గా ఆ పాటకు తన హావభావాలు చూపిస్తూ ఆకట్టుకుంది. సాంగ్లో మాత్రం శ్రీల చాలా అందంగా ఉండబోతున్నట్లు ఈ పాట చూస్తేనే అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో శ్రీలీల అమ్ము అనే క్యారెక్టర్ లో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ తన ప్రతి సినిమాలో కూడా హీరోయిన్స్ ను చాలా అందంగా ప్రజెంట్ చేస్తాడు అని ఒక గుర్తింపు అయితే ఉంది. ఇక శ్రీలీల కూడా నాచురల్ అందంతో ఆకట్టుకుంటుంది అనేలా టాక్ అయితే వినిపిస్తోంది.

మరి ఆ పాత్ర ఎంతవరకు క్లిక్ అవుతుందో చూడాలి. ఇక ఈ సినిమాలో మహేష్ బాబు రమణ అనే ఒక మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. గుంటూరు కారం 2024 వ సంక్రాంతి కనుక ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# చూపు తిప్పుకోనివ్వని క్లోజప్ అందాలు



అందం విషయంలో ఈ అమ్మడు ఎంతో మంది యువ హీరోయిన్స్ కి అదర్శం అనడంలో సందేహం లేదు. ఉత్తరాది ప్రేక్షకులను బుల్లి తో ద్వారా యే మేరి లైఫ్ హై అనే సీరియల్ తో పలకరించిన ముద్దుగుమ్మ షామా సికిందర్. బాలీవుడ్ లో కూడా ఈ అమ్మడు తనదైన ముద్రను వేసింది. అందం విషయంలో ఈ అమ్మడు ఎంతో మంది యువ హీరోయిన్స్ కి ఆదర్శం అనడంలో సందేహం లేదు. నాలుగు పదుల వయసులోనూ పాతికేళ్ల అమ్మాయి అనిపించేంత అందంగా షామా సికిందర్ తన ప్రతి ఫోటో షూట్ లో కూడా కనిపిస్తూ ఉంటుంది. సినిమాల్లో ఇప్పటికి కూడా నటిస్తూనే ఉంది అంటే కచ్చితంగా ఈమె అందం అనడంలో సందేహం లేదు.

ఇండస్ట్రీలో రెండు దశాబ్దాలుగా కొనసాగుతూ ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న ముద్దుగుమ్మ షామా సికిందర్ తాజాగా మరోసారి సోషల్ మీడియాలో తన అందంతో ఫాలోవర్స్ ని మరియు నెటిజన్స్ ని కట్టి పడేసింది. చూపు తిప్పుకోనివ్వని ఈమె అందంకు అంతా కూడా ఫిదా అవుతున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు, ఈ అమ్మడు క్లోజప్ షాట్ లో ఇచ్చిన అందమైన ఫోజ్ కి అంతా కూడా ఫిదా అవుతున్నారు. నాలుగు పదుల వయసులో ఇంత అందం కేవలం ఈ అమ్మడికే సాధ్యం అంటూ నెటిజన్స్ మరియు మీడియా వర్గాల వారు సోషల్ మీడియాలో మాట్లాడుకుంటూ ఉన్నారు.

# హన్సికలో బ్యూటీకి హద్దులే లేవే!



తాజాగా హన్సిక సిరీస్ నుంచి ఓ కొత్త ఫోటో ఇన్ స్టాలోకి వదిలింది. ఇదిగో ఇక్కడిలా అమ్మడు వీపు అందాల్ని ఆవిష్కరించి సిగ్గు..బిడియం ఒలకబోస్తుంది. ఆపిల్ బ్యూటీ హన్సిక బ్యూటీని వర్ణించడం ఎలా సాధ్యం. కెరీర్ ప్రారంభమై రెండు దశాబ్ధాలు అవుతున్నా! ఇప్పటికీ అదే బ్యూటీని మెయింటెన్ చేస్తుంది. అమ్మడి అందంలో ఇసుమొత్తు కూడా మార్పు రాలేదు అంటే అతిశయోక్తి కాదేమో. అదే స్కిన్ టోన్..అదే వెయిట్...అవే కొలమనాలు. రూప లావణ్యంలో చిన్న మార్పు కూడా చోటు చేసుకోలేదు. మధ్యలో కాస్త చబ్బీలుక్ లో ట్రాన్స్ఫర్ అయినా అటుపై మళ్లీ సన్నజాజి సోయగంలా మారిపోయి మునిపటి కశ్మీర్ ఆపిల్ అందంలోకి వచ్చేసింది.

టాలీవుడ్ లో సినిమాలకు దూరమైనా ఇప్పటికీ అదే బ్యూటీతో ప్రేక్షకుల్ని అలరిస్తుంది. రేర్ గా అనువాద చిత్రాలతో అభిమానుల్ని ఆకట్టుకుంటుంది. కోలీవుడ్ లో మాత్రం అమ్మడి కెరీర్ కి తిరుగు లేకుండా ముందుకు సాగిపోతుంది. ఓవైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనూ మరోవైపు లేడీ ఓరియేటెడ్ నాయిక గానూ సత్తా చాటుతోంది. బాలీవుడ్ లో రెండు..మూడు సినిమాలు చేసినా అక్కడా పెద్దగా కలసి రాలేదు. దీంతో రెండు పడవల ప్రయాణం చేసి రెండిటికీ చెడ్డ రేవడి అవ్వడం దేనికని కోలీవుడ్ లో కెరీర్ ని చూజ్ చేసుకుంది.చెన్నైలోనే కాపురం ఉంటూ అక్కడే సీరియస్ గా సినిమాలు చేస్తోంది. తాజాగా హన్సిక సిరీస్ నుంచి ఓ కొత్త ఫోటో ఇన్ స్టాలోకి వదిలింది. ఇదిగో ఇక్కడిలా అమ్మడు వీపు అందాల్ని ఆవిష్కరించి సిగ్గు..బిడియం ఒలకబోస్తుంది. అమ్మడు డిజైన్డ్ డ్రెస్ లో ఇలా లిఫ్ట్ లో కెమెరాకి చిక్కింది. డిజైనర్ మ్యాచింగ్ యాక్సరసీస్..నెయిల్ పాలీస్..చెవి దిద్దులు ప్రతీది హన్సికని మరింత అందంగా తీర్చిదిద్దాయి. యాపిల్ బ్యూటీని ఇలా చూసి అభిమానులు ప్రేమని కురిపిస్తున్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.